జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :283 పేజీలు 8 వెల : 5 బుధవారం 18 జూన్ 2025







## అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు.



# సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు

15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి

ప్రణాళిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి:** రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ అ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ఎ÷-లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు.

48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అలాగే.. సర్క్యులర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు.

# బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం



అమరావతి:చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు.

చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు



ఆడపిల్లల జోలికి సవ్వే అదే ఆఖరు రోజని బాబు అనలేదా

మరి శాంతిభద్రతలు ఏమయ్యాయో చెప్పాలి: రోజా

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్

నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్

జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు

మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు




2లో..

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు

ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు



2లో..

# గో సంరక్షణకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదు



రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్: రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనికోసం వివిధ రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీ నియమించారు. పశు సంవర్థకశాఖ ప్రత్యేక సీఎస్ సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీని గోసంరక్షణపై లోతుగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోసంరక్షణే లక్ష్యంగా పాలసీ తయారు చేయాలని సీఎం అన్నారు.

తగిన స్థలం లేకపోవడం వంటి సమస్యలతో గోవులు తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన గోశాలలు నిర్మించాలని సీఎం తెలిపారు.



2లో..

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష

కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



# సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అందించండి

ఫార్ములా కేసులో కెటిఆర్‌కు ఎసిబి ఆదేశం

హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎసిబి దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. సోమవారం ఫార్ములా ఈ కేసులో ఎసిబి విచారణకు కెటిఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు వేసిన పలు ప్రశ్నలకు కెటిఆర్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన వాగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ విచారణ అనంతరం కెటిఆర్ వాడిన సెల్‌ఫోన్, మ్యాక్‌బుక్, ట్యాబ్‌లో కీలక సమాచారం ఉందని ఎసిబి అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచే కెటిఆర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను పరిశీలించేందుకు ఎసిబి నిర్ణయించింది. కెటిఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా డాక్యుమెంట్లను రెడీ చేస్తున్న ఎసిబి అధికారులు.. రేపటిలోగా సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగించాలని కెటిఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో న్యాయ సలహా ప్రకారం నడుచుకుంటానని కెటిఆర్ పేర్కొన్నారు.



2లో..

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



2లో..

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

అంతవరకు విశ్రమించేది లేదు

రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేందప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు



తిరుపతి:కుప్పం ఘటన తీవ్ర కలకలం రేపింది.. అయితే, కుప్పం ఘటన చాలా బాధాకరం అని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆవేదన వ్యక్తం చేశారు.. సీఎం చంద్రబాబు నియోజకవర్గంలోనే మహిళపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్రంలో మహిళల భద్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతిరోజు మహిళలపై.. చిన్నారులపై దాడులు, అత్యాచారాలు చేయడం.. చెట్టుకు కట్టేసి కోట్టడం జరుగుతున్నాయి.. ఇన్ని దారుణాలు దేశంలో ఇంకే రాష్ట్రంలో అయినా జరిగాయా?? అని ప్రశ్నించారు.. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివర రోజు అన్న సీఎం చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతాడని నిలదీశారు. నీ సొంత నియోజకవర్గంలోనే మహిళను చెట్టుకు కట్టేసి కొడుతుంటే మీరేం చర్యలు తీసుకున్నారు.. అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నేత ఆ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టాడు.. ఆ తెలుగుదేశం పార్టీకి నేతకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది చంద్రబాబు అన్నా.. హోమ్ మంత్రి అన్నా.. వారి పార్టీ కార్యకర్తలకే భయం లేదని విమర్శించారు.. ఎంత హింస చేస్తే అంత మంచి పదవి అని.. లోకేష్ చెప్పడంతో అంతా రెచ్చిపోతున్నారని ఆరోపించారు. అనంతపురంలో 14 మంది టీడీపీ నేతలు 14 ఏళ్ల అమ్మాయిని రేప్ చేస్తే ఎవరు పట్టించుకోలేదు? కనీసం పరిటాల సునీత ఆ అమ్మాయి పరామర్శించలేదు.. కుప్పంలో కూడా మహిళలు ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు.. హోం మంత్రికి ఎంత అహంకారం ఉంటే బాధితురాలిని వీడియో కాల్ ద్వారా పరామర్శిస్తుందని ÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత.. ఇలా మొత్తం ప్రభుత్వం ఫెయిల్యూర్ అని రోజా మండిపడ్డారు..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

**హైదరాబాద్:** గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి




హైదరాబాద్: ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా

చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం



**మెదక్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేందప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## తానెప్పడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

హైదరాబాద్:పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు.

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన,

నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్



**జయశంకర్ భూపాలపల్లి:** రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్

## ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లు....నిజమేనా? ..

**ఉదయం దేవాదాయశాఖ రాష్ట్ర ప్రతినిధి.**

ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది దేవస్థానంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగుల నుండి కాంట్రాక్టర్ ఒకరు అక్రమ వసూళ్ల దందా చేపట్టినట్లు తెలుస్తుంది. ఇటీవల మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న ఏజెన్సీ ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి విడుదల కావాల్సిన పాత బకాయిలు కొన్ని కారణాలవల్ల చెల్లింపులు ఆగిపోయాయి. మే నెల చివరి వారంలో ఫిబ్రవరి, మార్చి రెండు నెలలకు సంబంధించి మరియు జూన్ మొదటి వారంలో మే నెల కు సంబంధించి మహానంది దేవస్థానం అధికారులు తీసుకున్న చర్యలతో బకాయిలను చెల్లింపులు సంబంధిత ఏజెన్సీ కి బకాయిలను దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. అయితే ఇక్కడ త్రికాసు మొదలైనట్లు తెలుస్తుంది. చట్ట ప్రకారం 3% ఏజెన్సీ నిర్వాహకులు కమిషన్ రూపంలో తీసుకోవడంతో పాటు పీఎఫ్ మరియు ఇతర చెల్లింపులు పోను ఏజెన్సీ సిబ్బందికి మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఇవి అన్ని పోయినా కూడా మీ యొక్క ఏజెన్సీ 6 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో ముడుపులు చెల్లించాల్సి ఉంటుందని వాటి అన్నింటిని ఏజెన్సీ సిబ్బంది భరించాలని ఏజెన్సీ నిర్వాహకులు కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఏజెన్సీ కాంట్రాక్టర్ ఏజెన్సీ సిబ్బందికి సక్రమంగా చెల్లించాల్సిన మొత్తం అక్రమంగా దేవాదాయ శాఖ నుండి కానీ, ఏజెన్సీ సిబ్బంది నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా వారి జీతాల్లో ముడుపుల పేరుతో కోత విధించి వారి జీతభత్యాలు ఏజెన్సీ సిబ్బంది ఖాతాల్లోకి జమ చేశారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. దాదాపు 82 మంది ఏజెన్సీ సిబ్బంది మహానంది



దేవస్థానంలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మాసం మధ్యలో కొత్తగా చేరిన కొంతమంది వారి 15 రోజుల జీతభత్యాలు మాయమైనట్లు తెలుస్తుంది. నెలకు 30 వేల రూపాయలు ఏజెన్సీ సిబ్బంది జీతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం పేరుతో దందా కుశ్రీకారం చుట్టడం పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు ఇటీవల మహానంది దేవస్థానంలో గోవులకు పశుగ్రాసం విక్రయశాల వద్ద భక్తుల నుండి ఏజెన్సీ సిబ్బంది ఒకరు డబ్బులు తీసుకొని రసీదు ఇవ్వకుండా గోవులకు పశుగ్రాసం విక్రయించారని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రచారం. ఏజెన్సీ ఉద్యోగులకు రావాల్సిన జీతభత్యాల్లో ఏజెన్సీ నిర్వాహకులు కోత విధించి చెల్లింపులు చేపట్టారు అనే అంశం బయటికి పొక్కడంతో ఇప్పటికే ఆలయ అధికారులు ఏజెన్సీ నిర్వాహకులను తీవ్రంగా మందలించినట్లు తెలుస్తుంది. ఏజెన్సీ సిబ్బంది జీతభత్యాల్లో కోతలు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం.

## పాత్రికేయులకు కోర్టులు అండగా ఉంటాయనేందుకు నిదర్శనమే కొమ్మినేని విడుదల.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావు ఈనెల 8తేదీన అరెస్ట్ అయిన విషయం తెలిసిందేకూటమి ప్రభుత్వంలో చివరకు పాత్రికేయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ లేకుండా పోయిందని, పాత్రికేయులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలు ప్రజల ముందు చెప్పినందుకు అరెస్టు చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య చెప్పారుసుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం కొమ్మినేని శ్రీనివాసరావు విడుదలతో పాత్రితేయులకు కోర్టులు అండగా ఉంటాయని విషయం స్పష్టమైందన్నారు.. ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందన్నారు. సాధ్యమైనంత వరకు విశ్వసినీయ సమాచారాన్ని మాత్రమే పాత్రికేయులు ప్రజల ముందు ఉంచుతారని దీనిని పట్ల అపోహలు ఉంటే వారికి నోటీసులు ఇచ్చి వాటిని నిర్ధారించవలసిన ప్రభుత్వాలు వారి బావ ప్రకటన స్వేచ్ఛను హరించడం అన్యాయమన్నారు.ఈ సందర్భంగా పాత్రికేయులకు అండగా నిలిచి ప్రజాస్వామ్య మనుగడకు తాము ఎప్పుడు రక్షణగా ఉంటామని నిరూపించిన సుప్రీంకోర్టు కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవినీతిని సహించేది లేదు..

### రుజువైతే చర్యలు తప్పవు

### ఆరోపణలు వస్తే తక్షణ విచారణ..

### 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం

### 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించండి

### ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ఉండవల్లి, ఉదయం న్యూస్, జూన్ 17

: ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని.. జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని, అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని అన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు.. లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా...**

**పింఛన్ల పింపిణీ**

అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

**అన్న క్యాంటీన్లు**

పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారు అని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

**ఆస్పత్రి సేవలు**

క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**మున్సిపల్ సేవలు**

రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

**ఆలయాలు**

సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

**ఏపీఎస్ ఆర్టీసీ**

శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం, రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయలు దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నాం అని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

**దీపం-2**

ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

**రేషన్**

నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

**ఎరువులు**

లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు.

**విత్తనాలు**

సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు.

**గంజా, డ్రగ్స్**

తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

**మహిళలపై హింస**

పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

**రిజిస్ట్రేషన్ సేవలు**

స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు.

**ఇసుక**

రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**రెవెన్యూ సేవలు**

ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు.

**ఎలక్ట్రిసిటీ**

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

**పంచాయతీ సేవలు**

ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ**

అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా, అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేసిన సిరివెళ్ల మండలధర్మ ప్రచారక్ నాగ మల్లేశ్వర రెడ్డి.

ఉదయం న్యూస్ శిరివెళ్ల





పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న నాగమల్లేశ్వర రెడ్డి దంపతులు. సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎంపీపీ స్కూల్ నందు దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 3,4,5, తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సిరివెళ్ల మండల ధర్మ ప్రచారక్ నాగమల్లేశ్వర రెడ్డి రుక్మిణి దంపతులు చేతుల మీదుగా పుస్తకాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా వారి మొదటి వివాహ వార్షికోత్సవ సందర్భంగా అక్కడే చదివే విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దానాధర్మ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు ఆన్ లైన్ శిక్షణ:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



బూత్ లెవెల్ ఆఫీసర్ల ఎంపిక అర్హతలు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు భారత ఎన్నికల సంఘం మంగళవారం ఆన్ లైన్ శిక్ష ఇచ్చింది. బి.ఎల్.ఓల ఎంపికలో అనుసరించాల్సిన విధానం, బిఎల్ ఓ గా పనిచేసే వారికి ఉండాల్సిన అర్హతలు, వారు నిర్వర్తించవలసిన విధులు, ఓటర్లకు ఏ విధంగా సహకరించాలి తదితర అంశాలపై ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.

వచ్చే నెల 2న బూత్ లెవెల్ ఆఫీసర్లకు జిల్లాల వారీగా ఈఆర్వోల ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించనున్నారు.కరీంనగర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్ ఎన్నికల పరిశీలకునిగా పంతగాని....

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు ఎన్నికల పరిశీలకునిగా పంతగాని.... కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని ని నియమిస్తూ తెలుగుదేశం పార్టీ నియమించింది ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రార్టీ అధిష్టానం మేరకు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తమ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాల కొరకు నిరంతరం శ్రమిస్తానని ఆయన విలేకరులకు తెలిపారు

## ఏకకాలంలో రైతు భరోసా చారిత్రాత్మక ఘట్టం.

ఉదయం న్యూస్ వనపర్తి



రైతు సంక్షేమమే పరమావధిగా భావించి అన్నదాతల ఖాతాల్లో ఏకకాలంలో 9వేల కోట్ల రూపాయలను జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇది చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం గా మిగిలిపోతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసోమవారం రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేరుగా మాట్లాడడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం నాగవరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారురాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రాయితీపై పనిముట్లు ,తుంపర సేద్యం పనిముట్లు, బిందు సేద్యం పనిముట్లు, రాయితీ విత్తనాలు, రాయితీ పంపుసెట్లు, అనేక పథకాల ద్వారా నేడు అన్నదాతలకు లబ్ధి చేకూరుస్తోందని ఆయన తెలిపారుకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, జిల్లా విశాఖ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెదకూరపాడు నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా సయ్యద్ అమీర్‌అలి

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 17



: పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి సంస్తాగత ఎన్నికల పరిశీలకుడిగా గురజాల నియోజకవర్గానికి చెందిన పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలి ను పార్టీ అధిష్టానం నియమించటం జరిగింది.

ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ "కార్యకర్తే అధినేత నాయకుడిగా ఎవరు ఉండాలి అనేది పార్టీ కార్యకర్తలే నిర్ణయించుకోవాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న నాయకులకు గుర్తింపు నివ్వాలనే తలంపుతో ఒక మంచి నిర్ణయం తీసుకొని ప్రతి నియోజకవర్గం లోని మండలాలకు ప్రత్యేకంగా పరిశీలకులను నియమించి ఆ మండలాలలోని కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని సంస్థాగత ఎన్నికలు నిర్వహించి పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయిస్తూ నన్ను పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం పరిశీలకుని గా నియమించినందుకు నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కి, నన్ను పార్టీలో ఇంతటి గౌరవం కల్పిస్తున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు. పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అదేశాల మేరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో ఆ మండలాల కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని మండల పట్టణ పార్టీ కమిటీల నియామకాలు చేపడతానని అమీర్ వలి అన్నారు.



## నూతన కమీషనర్ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 17

: పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పురపాలక సంఘం నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఇరువూరి శ్రీనివాసులుకు మంగళవారం కూటమి పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కమీషనర్ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పిడుగురాళ్ళ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు (గొంట్ల) పాండురంగ శ్రీనివాసరావు, జనసేన పార్టీ పిడుగురాళ్ళ మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసిం సైదా, జనసేన మండల ఉపాధ్యక్షుడు బయ్యవరం రమేష్, కార్యదర్శి ధీకొండ కిరణ్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు సలీం, మందా జెస్సి, పిడుగురాళ్ళ పట్టణ బిజెపి అధ్యక్షులు కేతావతు శ్రీనివాస నాయక్ తదితరులు ఉన్నారు.

## మల్లికార్జున స్వామి సేవలో ఐఏఎస్ లు



శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని మధ్యప్రదేశ్ కు చెందిన ఐఏఎస్, బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఛైర్పర్సన్ స్మిత భరద్వాజ్, పుదుచ్చేరికి చెందిన ఐఏఎస్ సెక్రటరీ రావత్ దర్శించుకున్నారు. ముందుగా వీరికి అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం స్వామి అమ్మవార్ల చిత్రపతం, ప్రసాదం అందజేశారు.

## గోల్కొండ శ్రీ జగదాంబ ఎల్లమ్మ మహంకాళి దేవాలయ బోనాల పై వివిధ విభాగాల తో అధికారుల

**హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం:**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ సమావేశంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీడిప్యూటి మేయర్ మోతే శ్రీలత,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు కౌసర్ మొహినుద్దీన్,రాజేష్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, దేవాదాయ శాఖ,జీహెచ్ ఎంసీ, పోలీస్ రెవెన్యూ వివిధ విభాగాల అధికారులు

ఈనెల 26 వ తేదీన ఆషాఢ మాసంలో తొలి బోనం గోల్కొండ తో ప్రారంభం అవుతుండడం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని విభాగాల అధికారుల సమన్వయం, భద్రత,ట్రాఫిక్, హెల్త్, పవర్ సప్లై, ఫైర్, డ్రింకింగ్ వాటర్, తదితర అంశాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగిన కూటమి ప్రభుత్వం రాగానే తాటతీస్తా, తోలు తీస్తా అన్నారుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి, ఉదయం న్యూస్




రాష్ట్రంలో చంటి పిల్లగాడిని పక్కన కూర్చోబెట్టి అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టి మహిళలపై దారుణతి దారుణాలు జరుగుతుంటే తాట తీస్తా.. తోలు తీస్తానన్న పవన్ కల్యాణ్ ఏమయ్యారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు.

# ఉద్యాన శాస్త్ర విద్యార్థినులు ఎగ్రామీణ పని అనుభవ పథకం

## రైతు సదస్సుకు హాజరైన ఉద్యాన శాస్త్ర విభాగాధిపతులు

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం,) ఉదయం ప్రతినిధి

ఉద్యాన శాస్త్ర విద్యార్థినిలు గ్రామీణ పని అనుభవ పథకం లో భాగంగా మంగళవారం మైదుకూరు మండలంలోని వనిపెంటలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం లో రైతు సదస్సు నిర్వహించారు ఈ రైతు సదస్సుకు అనంతరాజుపేట ఉద్యాన కళాశాల కీటక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రాముడు కళాశాల ఆధ్యాపకుడు డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి డాక్టర్ కాంతి శ్రీ మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి శ్రీరామకృష్ణులు హాజరయ్యారు ఈ సందర్భంగా రైతు సదస్సును ఉద్దేశించి కిలికే సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి ఎం బాలకృష్ణ మాట్లాడుతూ ఈ రైతు సదస్సు యొక్క కార్యక్రమ విధి విధానాలు ఈ సదస్సులు రైతులకు ఏ



విధంగా ఉపయోగకరంగా ఉంటాయి విద్యార్థినులు రైతుల ద్వారా ఈ విషయ పరిజ్ఞానాన్ని పొందడం ఎంతో ఆనందదాయకం అన్నారు వివిధ రకాల పంటలు పోషక విలువలు యాజమాన్య పద్ధతులు భూసార పరీక్షలు వాటి యొక్క ఆవశ్యకత విత్తన శుద్ధి వివిధ పంటల రకాలు కెవికె చేస్తున్న కార్య చరణ ప్రణాళికల గురించి రైతులకు సవివరంగా వివరించారు అనంతరాజుపేట ఉద్యాన కళాశాల కీటక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాముడు మాట్లాడుతూ వివిధ రకాలైన ఉద్యాన పంటల్లో చేపట్టవలసిన సస్యరక్షణ గురించి చాలా క్లుప్తంగా రైతులకు వివరించారు కళాశాల సీనియర్ ఆధ్యాపకుడు డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంటల రకాలు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అర్థమయ్యే విధంగా అయిన వివరించారు మరో ఉద్యాన శాఖాధిపతి డాక్టర్ ఎస్ కాంతి శ్రీ మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో నిలువ

ఆధారిత పదార్థాల తయారీ గురించి చక్కగా వివరించారు మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పథకాల గురించి అద్భుతంగా వివరించారు ఈ కార్యక్రమంలో లెక్కలవారిపల్లె సర్పంచ్ జయభారత్ రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి మాజీ సర్పంచ్ శివప్రసాద్ రెడ్డి అభ్యుదయ రైతులు ప్రతాపరెడ్డి బాల నరసింహారెడ్డి తో పాటు సుమారు 400 మంది రైతులు తదితరులతో పాటు అనంతరాజుపేట ఉద్యాన శాస్త్ర కళాశాల విద్యార్థులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బేతంచర్ల లో వీధి కుక్కలను అరికట్టాలి



బేతంచర్ల, ఉదయం న్యూస్

బేతంచర్ల పట్టణంలో విపరీతంగా వీధి కుక్కలు ఉన్నాయని కొన్ని రోజుల క్రితం వీధి కుక్కల దాడిలో బేతంచర్ల పట్టణంలోని హనుమన్ నగర్ కాలనీ కి చెందిన పసిపిల్లవాడు మరణించిన విషయం విది తమే అంతేకాకుండా గత రెండు రోజుల క్రితం బేతంచర్ల పట్టణంలోని బోయపేట కాలనీకి చెందిన రాజేష్ మౌనిక దంపతుల కుమారుడు ప్రవీణ్ (2.5) సంవత్సరాల వీధిలో ఆడుకుంటుండగా వీది కుక్కలు వెంబడించి బాలుడిని విచక్షణారహితంగా కరిచాయని వీధిలో ఉన్నవారు గమనించి కుక్కలను తరమడంతో పిల్లవాడు ప్రాణాలతో బయటపడ్డాడని ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చేయాలని కోరుతూ వైఎస్ఆర్సిపి నాయకుడు పిట్టల జాకీర్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ కు మంగళవారం నాడు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మటన్, చికెన్ దుకాణదారులు, వ్యర్థ పదార్థాలు రోడ్లపై వేయడం, అదే కాకుండా టిఫిన్ హోటల్లు, భోజనం హోటల్లో మిగిలిన పదార్థాలను వీధిలో వేయడం ద్వారా వాటికి అలవాటు పడ్డ వీధి కుక్కలు పట్టణంలో ఎక్కువై చిన్న పిల్లలపై దాడులకు దిగుతున్నాయని ఈ విధంగా చేసిన మటన్, చికెన్ దుకాణాలు, టిఫిన్ హోటల్ లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నగర పంచాయతీ కమిషనర్ స్పందిస్తూ వీధి కుక్కలు పట్టేవారిని పట్టణంలో పంపించి వీధి కుక్కలను పట్టుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం

## పోలీస్ కమీషనర్ గౌస్ అలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు మంగళవారం నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, గత శనివారం నాడు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు అధికారులతో సమన్వయం చేసి 3478 కేసులను పరిష్కరించినందుకు గాను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించారు. ఏదైనా కోర్టులో




పెండింగ్ కేసులను పరిష్కరించుటకు పోలీసు అధికారుల సమన్వయ లోపం ఉన్నట్లయితే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇదే విధంగా సహకరించుకుని కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారిని కోరారు. రానున్న అర్థ వార్షిక నేర సమీక్ష సమావేశంలో భాగస్వామ్యులు కావాలని, పోలీసు అధికారులకు గల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీ లు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీ లు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పొలంపిలుస్తోంది కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి

ఈ రోజు చాగలమర్రి మండలంలోని సెట్టివీడు గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారి ఆధ్వర్యంలో

నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఒ గారు మొక్కజొన్న, మినుము పంటలలో తొలి నెల రోజులలో కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. మొక్కజొన్నలో కలుపు మొక్కలు పోషకాలు, నీరు మరియు ఇతర వనరుల కోసం పంటతో పోటీపడతాయి మరియు 35% వరకు దిగుబడి నష్టాన్ని కలిగిస్తాయి. అందువల్ల, అధిక దిగుబడిని సాధించడానికి సకాలంలో కలుపు నిర్వహణ అవసరం. కలుపు మొక్కలను ప్రారంభ 4-6 వారాల వ్యవధిలో తప్పనిసరిగా నియంత్రించాలి. సాంప్రదాయకంగా, కలుపు మొక్కలు యాంత్రికంగా హొూసింగ్ మరియు జంతువులతో గీసిన పనిముట్ల ద్వారా నియంత్రించబడతాయి. మొక్కజొన్నలో కలుపు నియంత్రణ కోసం హెర్బిసైడ్ల వాడకం చాలా ప్రభావవంతంగా మరియు విస్తృతంగా ఉంది. అట్రాజిన్ మరియు సిమజైన్ అనేవి మొక్కజొన్నకు అత్యంత ప్రాచుర్యం పొందిన రెండు కలుపు సంహారకాలు, ఇవి విస్తృతమైన కలుపు మొక్కల



ఆవిర్భావం మరియు పెరుగుదలను తనిఖీ చేస్తాయి. 600 లీటర్ల నీటిలో అట్రాజిన్ లేదా సిమజైన్ ఏ 1.0-1.5 కిలోల/హెక్టారును ముందుగా పూయడం వల్ల కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు. మొక్కజొన్న తర్వాత విత్తిన పంటలకు అవశేష విషపదార్థాలను తగ్గించడానికి హెర్బిసైడ్‌ను సిఫార్సు చేసిన రేటుకు పిచికారీ చేయాలి. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకమునకు సంబంధించి ఈ కె.వై.సి పూర్తి కాని రైతులు మీ సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కనీస మౌలిక వసతులు మరియు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు పై చర్యలు తీసుకోవలి : NSUI

ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి జిల్లా విద్యా అధికారి (%DEO%) ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారితో మాట్లాడుతూ : విద్యాపర్తి గా పేరుగాంచిన మన వనపర్తి జిల్లా అధికారుల సమన్వయ లోపం వల్ల ,బాధ్యతా రహితంగా ఉన్న ఉపాధ్యాయుల లోపాల వలన వనపర్తి జిల్లా మొన్నటి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 29 వ స్థానం లో వనపర్తి జిల్లా ఉండడం చాలా బాధాకరం అవమానకరం. సెలవులు ముగించుకొని మళ్ళీ కొత్తగా పునరావృతం కాబోతుంది మన విద్యారంగ వ్యవస్థలు. కావున బాధ్యత యుతంగా మీరు మీ బృందం పటిష్టమైన నియమ నిబంధనల ద్వారా విద్యార్థులకు మంచి నాణ్యతమైన విద్యా ను అభ్యసించాలని NSUI తరుపున డిమాండ్ చేస్తున్నాం .



అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి విడుదల చేసిన పథకాలు, మంజూరు చేసిన నిధులు సరైన క్రమం లో ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకు అందుతున్నాయా లేదా అని చూడాలని , ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లలో మరుగుదొడ్లు,పై కప్పులు , మంచినీటి సరఫరా భోజన వసతులు , సరైన క్రమంలో ఉన్నాయా లేదా అని పర్యవేక్షించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవాలని. ఎలాంటి వసతులు లేని ప్రైవేట్ పాఠశాల ల గుర్తింపు రద్దు చేయాలని. ప్రతి కేంద్రాల్లో ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాల లనందు విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు ,%భూజూభా% మరియు షీ టీమ్ వంటి వాటి పై అవగాహన సదస్సు లు నిర్వహించి మానసికంగా వారిని దృఢగంగా చేయాలని. విచ్చల విడిగా దండిగా ఫీజులు దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాల లపై నిఘా పెంచాలని అంతర్గతంగా మెటీరియల్స్, బుక్స్ పేరిట వేలకు వేలు దోచుకుంటూ తల్లిదండ్రులను ఆవేదనకు గురయ్యేల చేస్తున్న యాజమాన్యాల పై ఉక్కుపాదం మోపాలని లేని యెడల పేద విద్యార్థులకు అందని విద్య లాగా మారుతుంది .విద్యా సంస్థల పైన సరైనా చర్యలు తీసుకోవాలని కోరాము .

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

రాయచోటి, జూన్ 17: (ఉదయం ప్రతినిధి)



అన్నమయ్య జిల్లాలో పండే తోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్ముడుపోయే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దని, టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుందని, తోతాపూరి మామిడి పండించే రైతుల కోసం కలెక్టరేట్లో సమాచార కేంద్రం (24ఌ7) ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు తాసిల్దార్ కార్యాలయంలో తోతపురి మామిడికి మద్దతు ధర పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ మన జిల్లాలోని రైతులు దాదాపు 10 వేల హెక్టార్లలో తోతాపురి రకం మామిడి పండిస్తున్నారని, ఇప్పటికీ దాదాపు 50 శాతం వరకు పంట కొత పూర్తి అయిందని, దాదాపు 25 వేల మెట్రిక్ టన్నులు వివిధ మార్కెట్లకు వెళ్లిపోయిందని తెలిపారు. ఇంకనూ 25 వేల మెట్రిక్ టన్నులు పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. గత వారం వరకు ప్రతి రోజు 300 నుండి 400 మెట్రిక్ టన్నుల మామిడి మార్కెట్ కు వస్తుందని తెలిపారు. గత రెండు రోజుల నుండి 600 మెట్రిక్ టన్నుల వరకు పంట వస్తుందని తెలిపారు. ఇందులో 30 శాతం పంటను ఉత్తర భారతదేశం నుండి వచ్చే వ్యాపారులు ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర వ్యాపారులు తీసుకెళు న్నారని, మనకు దగ్గరలో ఉన్న తిరుపతి, చిత్తూర్ పల్ప్ యూనిట్ లలో మిగిలిన 60 నుండి 70 శాతం పంట వ్యాపారుల ద్వారా వెళ్తుందన్నారు. తోతాపూరి మామిడి పండించే రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని, ముఖ్య మంత్రి వర్యుల నిర్ణయం మేరకు ప్రతి రైతుకు కేజీ కి రూ.4 చొప్పున వారికి మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి 128 మార్కెట్లలో జిల్లాకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉద్యోగులను పెట్టి ఎక్కడెక్కడ ఎంత మామిడి వస్తుంది, ఏ వ్యాపారి కొంటున్నారు, ఎటువైపు వెళ్తుంది, ఏ రైతు నుండి కొన్నారు తదితర వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆయా రైతులు అమ్మిన ప్రతి కేజీకి సంబందించిన నగదు వారి ఖాతాలకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతు లకు మనదగ్గర పండేటటువంటి తోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ వారు కూడా అవగాహన కలిగి ఉండి రైతులందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం వారు అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందనే అపోహ వలన ఎక్కువ మంది రైతులు పంటని కోత చేసి త్వరగా మార్కెట్ లో కి తీసుకొస్తున్నారని, పల్ప్ యూనిట్ యొక్క స్టోరేజ్ సామర్థ్యం, ప్రాసెసింగ్ సామర్థ్యానికి మించి మనము తీసుకెళ్తే అక్కడ వెయిటింగ్ టైమ్ పెరుగుతుందన్నారు. దానిని నివారించడానికి మామిడి రైతులందరూ నెమ్మదిగా పక్వానికి వచ్చినటువంటి కాయలను మాత్రమే తీసుకురావాలని, ఆగస్టు మొదటి వారం వరకు చివరి కాయవరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన వాన శాఖ ద్వారా ఏ ఏ రైతు పంట ఎప్పుడు కోతకు వస్తుందో నిర్ణయించి వాటిని వ్యాపారులతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఒక సమాచార కేంద్రమును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇది 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎప్పటివరకు పంట వస్తే అప్పటివరకు ప్రభుత్వం తోతా పురి రకం మామిడి పంటకు నాలుగు రూపాయల మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ ఉద్యోగుల ద్వారా ప్రతి రైతుకు, రైతు గ్రూపులకు ఫోన్ చేసి వారికి సమాచారాన్ని అందజేసి వారి దగ్గర పండే పంటను టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు, పల్ప్ యూనిట్ లకు అందించడం జరుగుతుందని తెలిపారు .బదిలీపై వెళ్తున్న డిపిఆర్ఓ పురుషోత్తం జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ తో పాటు పలువురు కొనియాడారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులోసమాచార శాఖ డిపిఆర్ఓ నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాలో డిపిఆర్ఓ తన విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని, ఆయన జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసే సమీక్ష సమావేశాలు, జిల్లాకు విచ్చేసే విఐపి వీఐపీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలు, వాటి లక్ష్యాలు ఉద్దేశాలను ప్రజలకు చేరవేయడం తదితరాలలో సమర్థవంతంగా విస్తృత ప్రచారం చేయడంలో జిల్లా యంత్రాంగానికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు. జేసి, డిఆర్ఓ, డిఐపిఆర్ఓ, వివిధ శాఖల అధికారులు డిపిఆర్ఓ సేవలను కొనియాడారు.

చివరగా డిపిఆర్ఓ పురుషోత్తం మాట్లాడుతూ…నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా నందు తాను విధులు నిర్వర్తించిన కాలంలో జిల్లా కలెక్టర్, జేసి, ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా యంత్రాంగం పూర్తిగా తనకు సహాయ సహకారాలు అందించి తోడ్పాటు ఇవ్వడం జరిగిందని, ఇందుకు తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగా నన్నారు. సిబ్బంది ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. అనంతరం డిపిఆర్ఓ పురుషోత్తంను శాలువలతో కలెక్టరు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, ఏపీఆర్వో హరినాథ్ నాయక్, జిల్లా అధికారులు, వివిధ మీడియా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు

పాల్గొన్నారు. జిల్లాలో జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులోధర్తీ ఆబ జన్ భగిదరి అభియాన్ క్రింద ఈనెల 30వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్షోత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను జేసి ఆదర్శ్ రాజేంద్రన్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅత్యంత మారుమూల ప్రాంతాలలో నివాసం ఉంటున్న గిరిజనులకు రోడ్లు నీరు ఆరోగ్యం టెలి కమ్యూనికేషన్ విద్యుత్ మరియు గృహాలు వంటి మౌలిక సదుపాయాలను అందించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.



# బదిలీపై వెళ్లిన పశు వైద్యాధికారులకు ఘన సత్కారం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం ప్రాంతీయ పశు వైద్యశాల బి.మఠం నందు సమీక్ష సమావేశం జరిగినది. ఇందులో భాగంగా సాధారణ బదిలీలు జరిగినటువంటి స్థానాల్లో కొత్త పశు వైద్యాధికారులు నియమించబడ్డారు. పెద్దిరాజు పల్లి పశు వైద్యశాలకు మహేశ్వర్ రెడ్డి,ప్రభలవీడు పశువైద్యశాలకు డాక్టర్ హేమలత, బి.కోడూరు పశు వైద్యశాలకు డాక్టర్ స్నిగ్ధ ప్రణీత నియమించబడ్డారు. ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించి ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన డాక్టర్ లక్ష్మీ నరసయ్య,డాక్టర్ భరద్వాజ్ కృష్ణ, డాక్టర్ నిత్యానంద్ ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి కడప జిల్లా పశుసంవర్ధ (జెడి) డాక్టర్ శారదమ్మ గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి బదిలీలు సర్వసాధార ణమని బదిలీ అయిన డాక్టర్లు వారి స్థానంలో కొత్తగా వచ్చిన డాక్టర్లు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రైతుల అభ్యున్నతికి పాటుపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పశువైద్యాధికారులు, అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు( ఏ హెచ్ ఏ లు) గోపాలమిత్రులు పాల్గొన్నార

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# చంద్రబాబు మాటలు నమ్మి మోసపోయామని ప్రజలకు తెలిసి వచ్చింది

**వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి**

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని ప్రజలకు ఇప్పుడు తెలిసొచ్చిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మైదుకూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగినది ఈ సమావేశానికి కడప జిల్లా పరిషత్ అధ్యక్షులు రామ గోవింద్ రెడ్డి కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి కార్యకర్తలు ను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు మాటలకు మోసపోయామని ప్రజలకు తెలి తెలిసి వచ్చిందని ఆయన తెలిపారు అభివృద్ధి సంక్షేమం కుంటూ పడిందని ప్రతి ఒక్కరూ చెబుతున్నా రన్నారు చంద్రబాబు 2014లో కూడా రుణమాఫీ చెప్పి చేయలేదన్నారుచంద్రబాబు నూరు అబద్ధాలు చెప్పిఅయినా అధికారంలోకి రావాలనుకునే వ్యక్తని ఆయన పేర్కొన్నారుసాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజల ఆశలను అడియాసలు చేశాడని దుయ్యబట్టారు.వెన్నుపోటు కార్యక్రమానికి ప్రజలు తండోపతండాలుగా రావడంతో తల్లికి వందనం వేశారని ఆయన పేర్కొన్నారుతల్లికి వందనం లో కూడా మోసం ఉందని చాలామందికి కోతపెట్టారన్నారుఎంతమంది విద్యార్థులు ఉన్నారు ఎంతమందికి వేశారు అన్న లిస్టు మా దగ్గర ఉందన్నారుపొదిలిలో పొగాకు రైతులు నష్టపోతుంటే ప్రభుత్వ వ్యతిరేకత బయటపడుతుందని తెలుగుదేశం ప్రభుత్వం అడ్డుకుందన్నారు .వచ్చే ఎన్నికల్లో టీడీపీ ని భూస్థాపి తం చేయాలనీ రఘురాం రెడ్డి కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు2027 లో జమిలి

ఎన్నికల ప్రక్రియ తర్వాత ఎన్నికలు వస్తాయని ఆ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడ ఖాయమని రఘురాం రెడ్డి జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మైదుకూరు మండలం తో పాటు కాజీపేట దువ్వూరు చాపాడు బ్రహ్మంగారిమఠం మండలాల నుంచి ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలు మండల అధ్యక్షులు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ పట్టాలు తయారు చేస్తే కఠిన చర్యలు

**తహసిల్దార్ త్రిబువన్ రెడ్డి**

బద్వేలు ఉదయం ప్రతినిధి




నకిలీ పట్టాల విషయంలో కఠిన చర్యలు చేపట్టేందుకు అన్ని

ఏర్పాట్లు పూర్తి చేశామని గోపవరం తాసిల్దార్ త్రిబువన్ రెడ్డి అన్నారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా సమస్యలు విలేకరుల దృష్టికి వస్తే సంబంధిత అధికారుల వివరణతో వార్తలను రాయాలన్నారు. నిరాధారమైన వార్తలను ప్రచురిస్తే చర్యలు చేపడతామన్నారు.ఇప్పటికే కొన్ని విషయాలలో పరువు నష్టానికి సంబంధించిన కేసును నమోదు చేయించడం జరిగిందన్నారు. బద్వేలు మండలం సిద్ధవటం రోడ్ లోని ఓ గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు నిరాధారణ ప్రచురణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.ప్రస్తుతం పిపి కుంట వద్ద నిర్మితమవుతున్న గుడిసెల విషయమై కొంతమంది నిరాధారణ నిందారో పణలను రెవెన్యూ శాఖ మీద రుద్దడం జరిగిందని అది సరైన పద్ధతి కాదన్నారు. కొంతమంది విలేకరులు అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు.అదేవిధంగా వాగులు చెరువు సంబంధించిన భూములు ఆక్రమణకు గురవుతున్న విషయం తెలిసిందే.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే కఠిన చర్యలను చేపడతామన్నారు. అంతేకాకుండా మేము నిర్వహించే ప్రతి కార్యక్రమం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చేస్తున్నామన్నారు. నకిలీ పట్టాలకు సంబంధించిన స్థలాలను ఎవరు కొనుగోలు చేయకూడదన్నారు. అదేవిధంగా తమ కార్యాలయంలో ఎటువంటి ఒరిజినల్ రికార్డులు లేవన్నారు.గతంలో నకిలీ పట్టాల విషయంపై కేసు నమోదైన సమయంలో కొన్ని రికార్డులు ఆర్టీవో కార్యాలయంలో మరికొన్ని రికార్డులు పోలీసుల ఆధ్వర్యంలో ఉన్నాయని తెలిపారు.ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు నాకు లేవన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఎవరి పట్ల తమకు శత్రుత్వం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.మా తల్లి వయసులో ఉన్న మహిళలను ఆప్యాయతగా పలకరించడం తప్పుగా భావించకూడదన్నారు. ప్రజలకు ఏర్పడే సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటికే రెవెన్యూ పరంగా ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి ఇంటి పట్టాలను తప్పనిసరిగా అందజేస్తామన్నారు.అయితే గతంలో ప్రభుత్వ స్థలాలలో గృహాల నిర్మించుకొని ఉన్నవారికి ఎటువంటి పరిస్థితుల్లో ఇంటి పట్టాలు ఇవ్వడం కుదరదన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎవరిని తక్కువగా చూడాల్సిన అవసరం తమకు లేదన్నారు.ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి గౌరవం ఇస్తూనే ఉన్నామన్నారు.

# పేద విద్యార్థినులకు అండ రెడ్డి సేవా సమితి

**డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి**

బ్రహ్మంగారిమఠం కడప ఉదయం ప్రతినిధి



గత 25 సంవత్సరాల నుండి రెడ్డి సేవా సమితి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థినులకు ఉపకార వేతనాలిచ్చి ఉన్నత చదువులు చదివిస్తుందని రెడ్డి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి అన్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్ లో ఉండే రెడ్డి సేవా సమితి ప్రాంగణం లో రెడ్డి సేవా సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. మొదట వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్, వైద్య విద్యలను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్షల రూపాయల ఉపకార వేతనాలు అందిస్తున్నామని, 2025 - 26 విద్యా సంవత్సరానికి 8,9,10 తరగతులలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అర్హులైన పేద విద్యార్థినులకు విద్యను అభ్యసించుటకు వీలుగా 12 మంది బాలికలకు ఉన్నత పాఠశాలలో విద్యా బోధనతోపాటు,కడప రెడ్డి హాస్టల్ నందు వసతి మరియు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి ప్రసంగిస్తూ ఇటీవల కాలంలో రాజీవ్ మార్గ్ లో వేమన సర్కిల్ గా నామకరణం చేసి అందు వేమన విగ్రహం ఏర్పాటు చేశామని, రెడ్డి సేవా సమితి రజతోత్సవాల సందర్భంగా వేలాది మంది రెడ్డి ప్రముఖుల వివరాలతో 'మేలుకొలుపు' ప్రత్యేక సంచికను రూపకల్పన చేశామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల పిల్లలకు వేమన పద్యాల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు మరియు జ్ఞాపికలు అందజేస్తున్నామని, పండుగ దినాల్లో మన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ లో పట్టు సాధించాలనే ఉద్దేశంతో హాస్టల్ లో ఉండే విద్యార్థినులకు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పడానికి అధునాతన పద్ధతులకు అనుగుణంగా డిజిటల్ టెక్నాలజీతో ప్రత్యేకమైన గదిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి రామచంద్రారెడ్డి, పప్పిరెడ్డి రెడ్డి కుమారి,నర్రెడ్డి ఆనంద కుమార్ రెడ్డి, లింగమదిన్నె మధుసూదన్ రెడ్డి,గుర్రంపాటి వెంకటరెడ్డి,సూత్రం శివరామ సుబ్బారెడ్డి,బెల్లం రామకృష్ణారెడ్డి,

కరపు రెడ్డి చంద్ర ఓబుల రెడ్డి, శ్రీయపు రెడ్డి శివ నారాయణ రెడ్డి, మోపూరి నాగేశ్వర రెడ్డి,ఏ రమేష్ రెడ్డి, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఆదినారాయణ రెడ్లు పలు సూచనలు, సలహాలనిస్తూ ప్రతి ఒక్కరూ రెడ్డి సేవా సమితి పురోభివృద్ధికి ఆర్థిక సహాయ సహకారాల్ని అందించాలని, భవిష్యత్తులో రెడ్డి సేవాసమితి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఎవరెవరో చివరికి ఎవరెవరో..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




పీవిఆర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో రచ్చ రచ్చ

షాద్ నగర్ ఫోన్ ట్యాపింగ్ లో ఇంకా ఎవరెవరు ఉన్నారు అన్నది ప్రశ్న?ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోన్ ట్యాపింగ్ పై అనుమానాలు,కీలక నేతల, ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారా?షాద్ నగర్ లో సంచలనం రేపిన ఫోన్ టాపింగ్ వ్యవహారం ప్రతి నోటా ఇదే మాట.ఎన్నికల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించి ప్రస్తుతం విచారణకు వచ్చిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో సంచలనం రేగింది. షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ ఇది వెలుగులోకి రావడంతో నియోజకవర్గంలో ఇంకా ఎంతమంది నాయకుల, ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందన్నది? ప్రస్తుతం అనుమానంగా మారింది. ముఖ్యంగా గత స్థానిక ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు, స్థానికంగా వివిధ పార్టీలలో కీలకంగా ఉన్న నాయకుల పైన కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీని గురించి పూర్తిగా అవగాహన రావాలంటే మనం ఒక్కసారి అసెంబ్లీ ఎన్నికల సమయంలోకి వెళ్ళాలి.

ఎన్నికలు ఇలా:

షాద్ నగర్ నియోజకవర్గంలో ఎన్నికలు చాలా ఆసక్తికరంగా జరిగాయి. బీఆర్ఎస్ నుంచి 2014 గతంలో గెలుపొందిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ వీర్లపల్లి శంకర్ కు టికెట్ ఇచ్చింది. బిజెపిలో మాత్రం మొదటి నుంచి ఆశలు పెట్టుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని పక్కనపెట్టి అందె బాబయ్యకు టికెట్ ఇవ్వడం జరిగింది. ఇక బీఆర్ఎస్ లో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి లాంటి వాళ్లు కాంగ్రెస్ కు అండగా నిలబడి అంజయ్య యాదవ్ ను ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకున్నారు. మరోవైపు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి నుంచి తప్పుకొని ఒక పార్టీ సింబల్ మీద సింహం గుర్తుతో పోటీకి దిగారు. మరో నేత శ్రీవర్ధన్ రెడ్డి టికెట్ ఆశించినప్పటికీ బిజెపిలోనే ఉంటూ అందె బాబయ్య గెలుపు కోసం కృషి చేశారు. ఈ ఎన్నికలలో 7123 పైచిలుకు ఓట్లతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయం సాధించగా, 33 వేల ఓట్లకు పైగా సాధించి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కారు. బిజెపికి 8,000 పైచిలుకు ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. ఒకవేళ బిజెపి పివిఆర్ కు టికెట్ ఇచ్చి ఉంటే కచ్చితంగా గెలిచి ఉండేవాడని వాదన వినిపించింది. ఇది ఇక్కడి రాజకీయ చిత్రం. అయితే ఇక్కడి రాజకీయ చిత్రాన్ని పూర్తిగా తెలుసుకునే ఉద్దేశంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందని అనుమానాలు ఇప్పుడు వ్యక్తం అవుతున్నాయి.

ఏమో వీళ్ళు ఉండవచ్చు?అయితే ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ లో బాధితుడిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పేరు తెరమీదకు రావడంతో మిగతా నేతలపై కూడా నిఘా ఉండి ఉండవచ్చు అన్న అనుమానాలు బలపడుతున్నాయి. అప్పటి అధికార పార్టీకి చెందిన అంజయ్య యాదవ్ ను మినహాయిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేసి ఉండవచ్చు అని అనుమానం వస్తుంది. ఈయనతో పాటు ఎన్నికలలో ఆయనకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, తాంద్ర విశాల లాంటి నాయకుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసి ఉండాలి. ఎందుకంటే ఎదుటివారి రాజకీయ వ్యూహాలను కనిపెట్టాలంటే ఇలాంటి అవసరమని గత ప్రభుత్వం భావించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక భారతీయ జనతా పార్టీలో కూడా అభ్యర్థి అందె బాబయ్య, అతనికి సహకరించే కీలక నేతల సమాచార సేకరణ కూడా ఫోన్ల ద్వారా తెలుసుకొని ఉంటారని చర్చ జరుగుతుంది. గతంలో కూడా ఫోన్ల ద్వారా ఎదుటి వ్యక్తుల కార్యకలాపాలను కనిపెట్టి వారిని బెదిరించి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు గత ప్రభుత్వం పై ఉన్నాయి. ప్రథమ శ్రేణి ద్వితీయశ్రేణి నాయకులతోపాటు ముఖ్యమైన ప్రముఖుల జర్నలిస్టుల ఫోన్లు కూడా టాపింగ్ అయ్యాయనే అనుమానాలు రేగుతున్నాయి.

పోలీసు అధికారులు కొందరు ఊహించకుండా మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది అన్న ధీమాతో పప్పులో కాలు వేసినట్లు మిగతా పార్టీల నాయకులు అనుకుంటున్నారు. ప్రభుత్వం మారగానే ఫోన్ టాపింగ్ వ్యవహారం ఈ ప్రభుత్వంలో వెలుగుచూడడం సర్వ సాధారణంగా మారింది. తప్పులు చేస్తున్నప్పుడు ఎక్కడో ఏదో ఒక ఆధారం మిగిలి ఉంటుంది. ఇప్పుడు అదే జరిగింది.

# బ్రహ్మంగారిమఠంలో........పేద విద్యార్థులకు..
# సిద్ధంగా మహా గురుకులం..!

**కడపజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప( బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి



జిల్లాలోని పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో.. డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులం విద్యాలయాన్ని బ్రహ్మంగారిమఠం మండలంలోని తోట్లపల్లి దగ్గర వెలసిన అచలానంద ఆశ్రమం ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 460 మంది విద్యార్థులతో అడ్మిషన్లను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలన్నారు.

ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో చదువుతూ.. నాణ్యమైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావాలని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థులకు అడ్మిషన్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల అవసరాలను గుర్తించి అవకాశం కల్పించాలన్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో సీటు అందని.. అర్హులైన పేద విద్యార్థులకు మహా గురుకులంలో అడ్మిషన్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.2016 లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి.. రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని.. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకనూ పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను

అడ్మిషన్లు పూర్తయ్యేలోపు

సిద్ధం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కో. ఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. రామలింగరాజు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, జోయల్ విజయ్ కుమార్, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అనితా మేడమ్ మహిళను కాపాడండి..?

ఆంధ్రప్రదేశ్ కుప్పం, ఉదయం న్యూస్



సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో దారుణం.కొడుకు కళ్ళముందే తల్లిని చెట్టుకు కట్టేసి కొడుతుంటే బోరున ఏడుస్తున్న బాలుడు.కుప్పంలో అప్పు డబ్బుల కోసం మహిళను చెట్టుకు కట్టేసి, కర్రతో దాడి చేయడమే కాకుండా మొహంపై ఉమ్మేసి అసభ్యకరంగా సాటి మహిళ ప్రవర్తన,సభ్య సమాజం తలదించుకునేలా మహిళను చెట్టుకు కట్టేసి దాడులు.కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో దారుణం.. అప్పు తీర్చలేదని చెట్టు కట్టేసిన చిత్రహింసలునారాయణపురం గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద మూడేళ్ల క్రితం రూ.80 వేలు అప్పు తీసుకున్న శిరీష, భర్త తిమ్మరాయప్ప.

అప్పు తీర్చలేక భార్య శిరీష బిడ్డలను గ్రామాన్ని వదిలివెళ్ళిపోయిన భర్త తిమ్మరాయప్ప.

కూలి పనులు చేసుకుంటూ పిల్లలు పోషించుకుంటూ అప్పులు తీరుస్తున్న శిరీష.

సకాలంలో చెల్లించలేదని రోడ్డుపై వెళ్తుండగా అప్పు తీర్చగలరని అసభ్యకరమైన పదజాలంతో దూషించి తన డబ్బులు ఇవ్వక పోతే చంపిస్తామని బెదిరింపులు.ఈడ్చుకొంటూ వెళ్ళి తాడుతో వేప చెట్టుకు శిరీషను కట్టేసి అవమానించిన మునికన్నప్ప.

# భూ యాజమాన్య వివరాలతో రెవిన్యూ విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని




**జిల్లా కలెక్టర్ కే. హైమావతి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.**

సిద్ధిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

మంగళవారం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి రైతులతో మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టం తీసుకు వచ్చిందని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిదంగా అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన పేదవారి పేరుమీద భూహక్కులను బదిలీ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న చర్యలు తీసుకుంటామని అప్పటి వరకు దరఖాస్తులు ఆన్లైన్ చేసి భద్రంగా ఉంచుతామని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో రైతులు పెట్టుకునే ప్రతీ అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి సాదా బైనామ, సీలింగ్, సర్వేనెంబర్, భూవిస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, లావని పట్టా అన్ని రకాల భూ సమస్యలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా పనిచేయాలని,

రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర భూమి పూర్తి వివరాలతో విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దార్ శ్యామ్ ను ఆదేశించారు.

# మా అక్కలకు 'నాగ్'పై క్రష్: ధనుష్




నాగార్జునతో పనిచేయడం అద్భుతమైన అనుభవమని, ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని, తన అక్కలకు నాగార్జునపై క్రష్ ఉందని, వారు ఆయనపై క్రష్‌తోనే పెరిగారని, ఇప్పుడు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం మంత్రముగ్ధతను కలిగిస్తుందని సినీనటుడు ధనుష్ అన్నారు. జాతీయ అవార్డు విజేత శేఖర్ కమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న 'కుబేరా' సినిమాలో ధనుష్‌తో పాటు, నాగార్జున, రష్మిక మందాన, జిమ్ సార్ఫ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. 'కుబేరా' కేవలం మరో సినిమా మాత్రమే కాదు, నటుడిగా తన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచింది."శేఖర్ గారు నాకు ఎంతో అర్థవంతమైన పాత్ర ఇచ్చారు. ఇది నా 52వ తమిళ సినిమా, రెండవ తెలుగు సినిమా. కానీ నాకు అత్యంత ప్రత్యేకమైనదిగా నిలిచింది," అన్నారు."నాగ్ సర్, మీతో పని చేయడం అద్భుతమైన అనుభవం. మేము చాలా నేర్చుకున్నాం. మీరు ఓ క్లాస్‌మ్యాన్. మీ సినిమాలతో మేము పెరిగాం. మీతో స్క్రీన్ షేర్ చేయడం మంత్రముగ్ధత వంటిది. మా అక్కలు మీపై క్రష్‌తో పెద్దయ్యారు.""రష్మికా, ఈ '1000 కోట్లు', '2000 కోట్లు', 'నేషనల్ క్రష్' అన్నదాన్ని మర్చిపోండి. మీకు అదృష్టం ఉంది అని అంటారు కానీ మీ అదృష్టాన్ని మీరు స్వయంగా తయారు చేసుకున్నావు. ఈ రోజు మీకు లభిస్తున్న ప్రతి గుర్తింపుకూ మీరు శ్రమపడ్డారు. 'కూర్గ్' అనే చిన్న ఊరిలో నుంచి పాన్ ఇండియా స్టార్‌గా ఎదగడం అద్భుతం. మీరు ధన్యులై ఉన్నారు. దేవుడు మీపై ఆశీస్సులు ప్రసాదించాలి. మీ భవిష్యత్తు ప్రాజెక్టుల కోసం శుభాకాంక్షలు.""కుబేరా నాకు ఎంతో ప్రత్యేకమైన సినిమా. త్వరలో మీ ముందుకు రాబోతుంది. మీరు సినిమాను ఆస్వాదిస్తారని ఆశిస్తున్నా. ధన్యవాదాలు."

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి

## మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, జూన్, 17 :-

మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థిక స్వలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా పిడి, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్ల నెలకొల్పనకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో 111, ఆళ్లగడ్డలో 24, ఆత్మకూరులో 19, బేతంచెర్లలో 17, డోన్ లో 26, నందికొట్కూరులో 24 యూనిట్లను స్థాపించి మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటును అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులను ఆదేశించారు. అలాగే ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సాహించేలా చర్యలు తీసుకోవాల న్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో కూడ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

**నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్**

**ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష**

**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి**

**బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు**



కర్నూలు

నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు.ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు.అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు

వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**




కర్నూలు, జూన్ 17:

చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని అధికారులను ఆదేశించారు.. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిఎస్టి చట్ట ప్రకారం డిఫాల్టర్ల ప్రాపర్టీస్ ను గుర్తించి, రికవరీ చేయించడంలో రెవిన్యూ శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల కు తగిన సహకారం అందజేయాలని ఆదేశించారు. అలాగే నకిలీ డాక్యుమెంట్ల తో అక్రమ రవాణా చేసే వారి విషయంలో మైనింగ్ శాఖ, రవాణా శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ తో సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖలకు సంబంధించి జీఎస్టీ పన్ను చెల్లింపు పై సంపూర్ణ అవగాహన కోసం సంబంధిత శాఖల అధికారులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తా మని, ఆ లోపు ఆయా ప్రభుత్వ శాఖలు ఎందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు . సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ సుధాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్, గనుల శాఖ అధికారి రవిచంద్, డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు..

# అప్పులు...కేసులు...దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు.

ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో

ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు,

ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

# పశ్చిమాసియా యుద్ధ వాతావరణం

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చముఉ ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అందేకాకుండా డాలర్ మారకం కూడా పెరిగే ప్రమాదం ఉంది. అలాంటి సంకేతాలు కూడా అందుతు న్నాయి. ఇరాన్ కనుక పట్టుదలకు పోతే చమురు రవాణాకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉ న్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. సజావుగా ఉన్నప్పుడే దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉండేది.

ఇప్పటికే ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. చమురు ధరలు పెరిగితే ఇది మరింత పతనం కావచ్చు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇదే సూచిస్తున్నాయి. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. యూపిఐ పేమెంట్లపై సర్‌ఛార్జ్ విధిస్తారన్న వాదనలు బలంగా ముందుకు వచ్చాయి. కానీ తీవ్ర విమర్శలు రావడంతో..అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది.

# పీఎఫ్ ఖాతా బోగస్ కంపెనీకి లింకైందా?




ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ కలిగిన ఉద్యోగులకు బిగ్ అలర్ట్. మీ పీఎఫ్ ఖాతా ఏదైనా బోగస్ కంపెనీకి లింకైందా? ఓసారి చెక్ చేసుకోండి. అలా అయితే మీ డబ్బులు మొత్తం ఖాళీ అవడమే కాకుండా మూన్ లైటింగ్ సమస్య ఎదుర్కోవలసి వస్తుంది. మరి ఎలా డీలింక్ చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓలో అకౌంట్ ఉన్న ఉద్యోగులందరికీ బిగ్ అలర్ట్. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన ఓ ఉద్యోగి సైబర్ నేరగాళ్లకు లొంగకపోవడంతో అతడి ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ను బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. అది తెలియకుండా మరో కంపెనీకి ఇంటర్వ్యూకు వెల్లడంతో ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తున్నట్లు రికార్డుల్లో కనిపించింది. దీంతో మూన్ లైటింగ్ చేశారని ఉద్యోగం అవకాశం కోల్పోవాల్సి వచ్చింది. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదనే కారణంగా బోగస్ కంపెనీలకు పీఎఫ్ ఖాతాలను లింక్ చేస్తున్నారు నేరగాళ్లు. మీ ఖాతాను ఓసారి చెక్ చేసుకోండి. మీ పీఎఫ్ ఖాతా సైతం తెలియని కంపెనీకి లింక్ అయితే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

బోగస్ కంపెనీలకు లింకైన పీఎఫ్ ఖాతాలను తొలగించాలంటో గతంలో ఈపీఎఫ్ఓకు పరిపాలన, సాంకేతిక పరిమైన అడ్డంకులు ఎదురయ్యేవి. కానీ, ఇప్పుడు ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలను తొగించుకునేందుకు డీలింక్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈపీఎప్ఓ రూల్స్ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేయకూడదు. ఈ నిబంధనను ఆసరగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు ఉద్యోగులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని వారి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను యూపీ, రాజస్థాన్, ఒడిశా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో నమోదు చేసిన బోగస్ కంపెనీలకు జత చేస్తున్నారు. ఇలాంటి మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఇటీవల పెరగడంతో ఈపీఎఫ్ఓ డీలింక్ ఆప్షన్ తీసుకొచ్చింది.

### డీలింక్ ఎలా చేయాలి?

1పీఎఫ్ ఖాతాదారులు ముందుగా ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లోకి యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ సాయంతో లాగిన్ కావాలి. 1హోం పేజీలో వ్యూ ఆప్షన్లలో ఉండే సర్వీస్ హిస్టరీపై క్లిక్ చేయాలి. 1ఈ సర్వీసు హిస్టరీలో మీ పీఎఫ్ అకౌంట్, కంపెనీల పేర్లు కనిపిస్తాయి. మీ పీఎఫ్ ఖాతా తెలియకుండా ఏదైనా కంపెనీతో లింకై ఉంటే దాని పక్కనే డీలింక్ ఆప్షన్ కనిపిస్తుంది. 1బోగస్ కంపెనీకి చెందిన డీలింక్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాత ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. 1ఈ ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే డీలింక్ ప్రక్రియ పూర్తవుతుంది. 1 ఆ తర్వాత సర్వీసు హిస్టరీ చెక్ చేస్తే డీలింక్ అయిన కంపెనీల వివరాలు కనిపించవు. 1ఒక వేళ ఉద్యోగి నిజంగానే ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తే, రెండు కంపెనీలు చందా చెల్లించినట్లయితే డీలింక్ చేసేందుకు కుదరదు. ఎర్రర్ వస్తుంది. 1డీలింక్ చేసే సంస్థ విషయంలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఈపీఎఫ్ఓ సూచిస్తోంది.

# లోన్ వడ్డీ రేట్లు పెంచిన రెండు దిగ్గజ బ్యాంకులు..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొద్ది రోజుల కిందట కీలక రెపో రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు రెపో ఆధారిత వడ్డీ రేట్లను తగ్గించే పనిలో పడ్డాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు తగ్గించేశాయి. ఇదే సమయంలో కొన్ని బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌లో కూడా కీలక మార్పులు చేశాయి. కొన్ని ఎంసీఎల్ ఆర్ పెంచగా.. ఇంకొన్ని తగ్గించాయి.

బ్యాంకుల్లో లోన్లు తీసుకునే వారికి ఇటీవల ఆర్బీఐ నిర్ణయంతో ఊరట కలిగిందన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఐదేళ్ల తర్వాత రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. దీంతో ఇదే సమయంలో రెపో ఆధారిత వడ్డీ రేట్లు ఇప్పటికే చాలా బ్యాంకుల్లో తగ్గాయి. దీంతో ఆయా లోన్లపై ఈఎంఐ లేదా టెన్యూర్ తగ్గుతుందని చెప్పొచ్చు. ఇంకా.. చాలా బ్యాంకులు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను కూడా ఫిబ్రవరి నెలలో సవరించాయి. రెండు బ్యాంకులు పెంచగా.. ఒక బ్యాంకు మాత్రం తగ్గించింది. కొన్నేమో యథాతథంగానే ఉంచాయి.

ఎంసీఎల్ఆర్ అంటే రుణ ఆధారిత వడ్డీ రేట్లు. దీనినే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు అంటారు. అం టే.. ఇక్కడ ఈ ఎంసీఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీల్లేదు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ ఈ విధానం తీసుకొచ్చిం ది. ఎంసీఎల్ఆర్ పెంచితే.. లోన్ ఈఎంఐ పెరుగుతుంది. ఎంసీఎల్ఆర్ తగ్గిస్తే.. లోన్ ఈఎంఐ తగ్గుతుందని చెప్పొచ్చు.

ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు.. ఎంసీఎల్ఆర్ తగ్గించింది. ఇక్కడ గరిష్టంగా 15 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఒక నెల టెన్యూర్‌పై ఎంసీఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు తగ్గి 8.45 శాతం నుంచి 8.30 శాతానికి తగ్గింది. ఇక ఇతర టెన్యూర్లపై ఎంసీఎల్ఆర్ ఏం మారలేదు. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.35 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఏడాది ఎంసీఎల్ఆర్ చూస్తే 9.10 శాతంగా ఉంది. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ ఇక్కడ 9.35 శాతం ఉండగా.. ఇవి ఫిబ్రవరి 12 నుంచి అమల్లోకి వచ్చాయి.

**అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎంసీఎల్ఆర్ స్వల్పంగా పెంచింది. ఇక్కడ ఓవర్‌నైట్ టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెరగ్గా 9.20 శాతానికి చేరింది. ఇందులో అన్ని టెన్యూర్లపై 9.20 శాతం నుంచి 9.45 శాతంగా ఉన్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ఇవి వర్తిస్తున్నాయి. ఇక ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు.. పంజాబ్ నేషనల్ బ్యాంకులో లెండింగ్ రేట్లు 5 బేసిస్ పాయింట్ల మేర పెరిగాయి. ఇది అన్ని టెన్యూర్లపై వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇక్కడ కనీసం 8.40 శాతం నుంచి గరిష్టంగా 9.35 శాతంగా ఎంసీఎల్ఆర్ ఉంది. ఇక ఐడీబీఐ బ్యాంకులో రుణ రేట్లు మారలేదు. ఇవి 8.45 శాతం నుంచి 10.15 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలోనూ స్థిరంగానే ఉన్నాయి. దీంట్లో 8.15 శాతం నుంచి గరిష్టంగా 9 శాతంగా ఉంది. ఇది ఫిబ్రవరి 12 నుంచే అమలవుతోంది.

# అంబానీకి చుక్కెదురు..

2000 సంవత్సరంలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం న్యూ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్సింగ్ పాలసీ తొలి విడతలో రిలయన్స్ కన్సార్షియానికి కేజీ డీబ్ల్యూఎస్ 98/3 కేజీ- డీ6 బ్లాక్ గ్యాస్ వెలికితీత కోసం కేటాయించింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 90 శాతం, కెనడాకు చెందిన నికో రిసోర్సెస్‌కు 10 శాతం వాటా ఉంది. అయితే దాదాపు 10 ఏళ్ల తర్వాత బీపీ సంస్థకు రిలయన్స్ 30 శాతం వాటాను విక్రయించింది. తర్వాత కాలంలో దీనిని ప్రభుత్వం రంగ కంపెనీ అయిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ కొనుగోలు చేసింది. దీని పక్కనే ఉన్న గోదావరి బ్లాక్‌ను ప్రభుత్వం నామినేషన్ పద్ధతిలో 1997లో ఓఎన్జీసీకి కేటాయించింది.

రిలయన్స్, ఓఎన్‌జీసీ మధ్య 2013లో వివాదం మొదలైంది. ఓఎన్‌జీసీ కేజీ–డీ5 బ్లాక్, జీ–4 బ్లాక్ రిజర్వాయర్ల నుంచి రిలయన్స్ కేజీ–డీ6 బ్లాక్ కనెక్టివిటీ ఉందని అనుమానిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ కి లేఖ రాసింది. గోదావరి, కేజీ–డీడబ్ల్యూఎన్ 98/2 బ్లాకుల్లో ఉన్న జియోలాజికల్ అండ్ జియోఫిజికల్ వివరణాత్మక డేటా ద్వారా రిలయన్స్ బ్లాక్, ఓఎన్‌జీసీ బ్లాక్‌ల మధ్య గ్యాస్ కనెక్టివిటీ ఉందని తెలిపింది. మొదట గ్యాస్ ఉత్పత్తిని ప్రారంభించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ పూర్తి స్థాయిలో ఓఎన్ జీసీ వనరులను సైతం వాడుకుందని తెలిపింది. ఆ తర్వాత 2014 మే 15వ తేదీన ఢిల్లీ హైకోర్టులో రిలయన్స్ గ్యాస్ చోరీపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 2014 సెప్టెంబర్ 10వ తేదీన ప్రభుత్వం ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకోవాలని ఓఎన్‌జీసీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీనిపై థర్డ్ పార్టీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిగోలెయర్, మ్యాక్ నాటన్ కన్సల్టెంట్‌ను నియమించింది. ఈ కంపెనీ 2015 నవంబర్ 19వ తేదీన నివేదిక ఇచ్చింది. 2009 ఏప్రిల్ 1 నుంచి 2015 మార్చి 31 వరకు ఓఎన్‌జీసీకి చెందిన రూ.10 వేల కోట్ల విలువైన గ్యాస్‌ను రిలయన్స్ ఉత్పత్తి చేసి విక్రయించిందని తేల్చి చెప్పింది. రిలయన్స్ దాని భాగస్వామ్య బీపీ, నికోలు 1.55 బిలియన్ డాలర్లను ఓఎన్‌జీసీకి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని వ్యతిరేకించిన రిలయన్స్ ఆర్బిట్రేషన్‌కు వెళ్లింది. 2018 జులై నెలలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ప్రభుత్వం క్లెయిమ్ చేసిన రూ.13,500 కోట్లకు చెందిన పేమెంట్లను తోసిపుచ్చింది. అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పులో వివాదం లేదని, జస్టిస్ అనూప్ భంబానీ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ పేర్కొంది. జస్టిల్ రేఖపల్లి, జస్టిస్ సౌరభ్ బెనర్జీలు 2023 మే 9వ తేదీన 2018 ఆర్బిట్రేషన్ తీర్పును తోసిపుచ్చుతూ ఫిబ్రవరి 15వ తేదీన తీర్పు వెలువరించింది.

# ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత!




బ్యాంకులో పొదుపు ఖాతా అనేది దాదాపు అందరి వద్ద ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్ లోని బ్యాలెన్స్ పైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తాయి. బ్యాలెన్స్ బట్టి ఈ వడ్డీ ఉంటుంది. అయితే, ఈ ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను తగ్గించి ఖాతాదారులకు షాకిచ్చింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ ఖాతాదారులకు షాకిచ్చింది. తమ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న వారికి బ్యాడ్‌న్యూస్ చెప్పింది. పొదుపు ఖాతా వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా బ్యాంకులో రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు బ్యాలెన్స్ పై ఇస్తున్న పొదుపు ఖాతాలపై ఈ వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని తెలిపింది. అకౌంట్ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ రేట్లు అందిస్తోంది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 17, 2025 నుంచే అమలులోకి తీసుకొస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్లో పేర్కొంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఫిబ్రవరి 7, 2025 రోజున ప్రకటించిన సంగతి తెలిసిందే. రెపో రోటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. ఆర్‌బీఐ నిర్ణయం తర్వాత కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ల వడ్డీ రేటులో కోత పెట్టింది. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య బ్యాలెన్స్ ఉన్న ఖాతాలపై వడ్డీ రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టినట్లు కోటక్ బ్యాంక్ తెలిపింది. ఈ కోటక్ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్లు, అందులోని బ్యాలెన్స్ ఆధారంగా తాజా వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

కోటక్ బ్యాంక్ డైలీ సేవింగ్స్ అకౌంట్స్ బ్యాలెన్స్ రూ.5 లక్షల వరకు ఉంటే వార్షిక వడ్డీ రేటు 3 శాతంగా ఉంది.

ఇప్పటి వరకు రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు 3.50 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టి 3 శాతానికి తగ్గించింది.

అలాగే రూ.50 లక్షల పైన బ్యాలెన్స్ ఉండే ఖాతాలపైనా వడ్డీ రేటులో 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఇప్పటి వరకు 4 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 3.50 శాతానికి తగ్గించింది.

ఈ కొత్త వడ్డీ రేట్లు రెసిడెంట్, నాన్ రెసిడెంట్ అకౌంట్లు రెండింటికీ వర్తిస్తాయని బ్యాంక్ తెలిపింది.

సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లు ఎలా లెక్కిస్తారు?

సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల లెక్కింపు ఏప్రిల్ 1, 2016 నుంచి త్రైమాసిక పద్ధతిన లెక్కిస్తున్నారు. డైలీ ప్రొడక్ట్ ఆధారంగా లెక్కించి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో జమ చేస్తారు. ఆర్థిక సంవత్సరంలో జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31వ తేదీన ఖాతాల్లో వడ్డీ జమ చేస్తారు.

# నీరు లేక అల్లాడుతున్న పాకిస్తాన్..

## 700 అడుగులు తవ్వినా చుక్క నీరు రావట్లే..!



పాకిస్తాన్ నెత్తిపై మరో పిడుగు వచ్చిపడింది. ఇప్పటికే అప్పులు, విదేశీ మారక నిల్వలు అడుగంటిపోవడం, ఆకలి కేకలు, రాజకీయ అస్థిరత, ఆర్మీ నియంత్రణతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న దాయాది దేశం ఇప్పుడు మరో సమస్యలో చిక్కుకుంది. నీరు లేక ఆ దేశం అల్లాడిపోతోంది. వందల అడుగుల లోతుకు వెళ్లినా నీటి చుక్క కానరావడం లేదు. దీంతో నీరు లేక పాక్‌వాసులు.. తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. దాయాది దేశం పాకిస్తాన్‌లో నీటి కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. అక్కడి భూగర్భ జలాలు వేగంగా అడుగంటిపోతున్నాయి. దీంతో ఎన్ని అడుగుల మేర తవ్వినా ఒక్క చుక్క నీరు కూడా కనిపించ దం లేదు. 700 అడుగులు తవ్వినా నీళ్లు రాకపోవడంతో.. పాక్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే తిండి లేక విలవిలలాడుతుండగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. ఇప్పుడు నీటి సమస్య కూడా పెరిగిపోవడంతో.. ఏం చేయాలో, ఎలా బతకాలో అర్థం కాక పాకిస్తాన్ ప్రజలు అయోమయంలో మునిగిపోయారు. పాకిస్తాన్‌లో 1990ల్లో నీటి మట్టం 100 అడుగులు ఉండగా.. అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వస్తూ ఇప్పుడు 700 అడుగులకు పడిపోయినట్లు అక్కడి శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్నది వేసవి కాలం కావడంతో.. పరిస్థితి ఇంకెంత భయంకరంగా ఉంటుందోనని పాకిస్తాన్ సతమతంలో పడింది. ఇప్పటికే ఫిబ్రవరి, మార్చి నెలల్లో తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని పాకిస్తాన్ వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్‌లో కరువు పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో అలర్ట్ అయిన రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ.. నగరంలో ప్రజల నీటి అవసరాలకు సంబంధించి ముందు జాగ్రత్తగా కీలక సూచనలు చేసింది. రావల్పిండి నగరాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటిస్తూ.. ప్రజలకు నీటి కొరత గురించి తీవ్ర హెచ్చరికలు చేసింది. ఇది కట్టుడు పళ్ల కంటే 300 రెట్లు ఉత్తమం! మరియు ధర చాలా చౌకగా ఉంటుంది

పాకిస్తాన్ వార్తాపత్రిక అయిన డాన్‌లో వచ్చిన ఒక రిపోర్ట్ ప్రకారం.. రావల్పిండిలోని గారిసన్ నగరంలో నివసిస్తున్న ప్రజలకు కరువు కారణంగా నీటి కొరత ఎక్కువగా ఏర్పడిందని రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముహమ్మద్ సలీం అష్రఫ్ వెల్లడించారు. దీంతో పాటు జనాభా వేగంగా పెరుగుతుండటం, అనేక ఆర్థిక కార్యకలాపాలు, వనరుల కొరత కూడా ఈ నీటి కొరతకు కారణం అమవుతున్నాయని చెప్పారు.

అయితే పాకిస్తాన్‌లో సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. చాలా కాలంగా వర్షాలు పడకపోవడంతో రిజర్వాయర్లు, భూగర్భ జల వనరుల్లో నీటిమట్టం వేగంగా తగ్గిపోయిందని ముహమ్మద్ సలీం అష్రఫ్ తెలిపారు. ఈ కారణంగానే పాక్ ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. రావల్పిండి నగరానికి ప్రతిరోజూ 68 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతాయని పేర్కొన్నారు. అయితే రావల్-ఖాన్పూర్ ఆనకట్టలు, 490కి పైగా బోర్లు సహా ప్రస్తుతం ఉన్న అన్నిరకాల నీటి వనరులను ఉపయోగించినా.. 51 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే అందుతోందని చెప్పారు. అంటే ఇప్పటికే రావల్పిండి నగరంలో నీటి సమస్య ఉందని.. రానున్న కాలంలో అది మరింత ఎక్కువ అయ్యే పరిణామాలు కనిపిస్తున్నాయని.. స్థానిక అధికారులు పేర్కొంటున్నారు.

# మరోసారి కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై దుమారం

# చైనాను శత్రువులా చూడొద్దు..



గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో సీనియర్ రాజకీయ నేత, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ మాజీ ఛైర్మన్ శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణ భారత ప్రజలు ఆఫ్రికన్లలా, ఉత్తరాది ప్రజలు అరబ్బులుగా, తూర్పున ఉండేవారు ప్రజలు చైనీయుల్లా ఉంటారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. ఇది కాంగ్రెస్ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో ఆయనతో పార్టీ పదవులకు రాజీనామా చేయించింది.

కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు. ఓ ఇంటర్వ్యూలో శ్యామ్ పిట్రోడా మాట్లాడుతూ.. చైనా పట్ల భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య వైరాన్ని పెంచుతోందని అన్నారు.

"చైనా పట్ల భారత్ వైఖరి ముందు నుంచి ఘర్షణాత్మకంగానే ఉంది.. మనం అనుసరిస్తోన్న విధానం దేశానికి కొత్త శత్రువులను సృష్టిస్తోంది.. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. ఇప్పటికైనా భారత్ వైఖరిలో మార్పు రావాలి.. ఇది కేవలం చైనాకు మాత్రమే కాదు ఇతర దేశాలకు వర్తిస్తుంది. అయినా చైనా నుంచి ఏమి ముప్పుందో నాకు అర్థం కావడం లేదదు. చైనాను అమెరికా తరచూ శత్రువుగా పేర్కొంటూ.. భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది.. అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత వేగంగా... పేద దేశాలు మరింత వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.. మరోవైపు, అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధి రేటు తగ్గుతోంది.. ఈ దేశాల జనాభాలో వృద్ధులు ఎక్కువగా ఉంటున్నారు.. ఇక, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత ఎక్కువగా ఉంది.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మనం ముందుకెళ్లాలి' అని పిట్రోడా సూచించారు. అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా ప్రపంచ దేశాలు సంబంధాలు, కమ్యూనికేషన్ పెంచుకుని. అవసరమైన సమయంలో ఒకరొకరు సహకారం అందించుకోవాలని అన్నారు. కాగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి చైనా అంటే అమితమైన ప్రేమ అని, అందుకు పిట్రోడా వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడింది.

**శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు.**

'మన భూభాగంలో 40,000 చదరపు కిలోమీటర్లను చైనాకు అప్పగించిన వారికి ఇప్పటికీ ఆ దేశం నుంచి ఎటువంటి ముప్పు కనిపించడం లేదు.. కాంగ్రెస్ పార్టీకి చైనా పట్ల ఉన్న అమితమైన అభిమానం వెనుకున్న రహస్యం 2008 కాంగ్రెస్–చైనా కమ్యూనిస్ట్ పార్టీ మధ్య జరిగి అవగాహన ఒప్పందంలో దాగి ఉంది' అని బీజేపీ జాతీయ అధికారి ప్రతినిది తుహిన్ సిన్హా ఆరోపించారు.

అమెరికాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి కొనసాగుతోన్న ఉద్రిక్తతల నివారణకు సాయం చేస్తానంటూ ట్రంప్ చేసిన ప్రతిపాదనను భారత్ సున్నితంగా తిరస్కరించింది. పొరుగు దేశాలతో ఉన్న వివాదాల పరిష్కారం కోసం భారత్ ఎప్పుడూ ద్వైపాక్షిక చర్చలనే మార్గంగా ఎంచుకుంటుందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి స్పష్టం చేశారు. దీంతో శామ్ పిట్రోడా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, పిట్రోడా వివాదాస్ప వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయన భారతీయుల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఇది కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేయగా.. శామ్ పిట్రోడా వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటన చేసింది.

# ఢిల్లీ భూకంప సమయంలో "బూమ్" శబ్దాలు..

ఢిల్లీలో సోమవారం రోజు వేకువజామున భూకంపం సంభవించింది. విషయం గుర్తించిన ఢిల్లీ ప్రజలంతా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. విపరీతంగా భయపడిపోతూనే చిన్న పిల్లలను ఎత్తుకుని, ముసలి వాళ్లను పట్టుకుని.. ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ రోడ్లపై కూర్చున్నారు. ఓవైపు భూమి కంపిస్తుండగానే.. మరోవైపు భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు రాగా.. మరింతగా వణికిపోయారు జనాలు. ఏం చేయాలో పాలుపోక నరకం చూశారు. అయితే ఈ బూమ్ శబ్దం రావడం వెనుక అసలు కారణం అదేనంటూ శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

సోమవారం వేకువజామున 5.36 గంటలకు ఢిల్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతతో భూమి కనిపించగా.. ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా.. భూకంప సమయంలో భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు వచ్చాయి. అవి కూడా వీడియోల్లో వినిపిస్తున్నాయి. అయితే ఇలా చప్పుళ్లు రావడం వెనుక మరేదో పెద్ద కారణమే ఉందని అంతా భావించారు. అది నిజమేనని శాస్త్రవేత్తలు తాజాగా వెల్లడించారు.

తక్కువ లోతులో ఉండే భూకంప కేంద్రం ఏర్పడినప్పుడు ప్రకంపన సమయంలో ఈ బూమింగ్ శబ్దాలు వినిపిస్తుంటా యని అమెరికా జియోలాజికల్ సర్వే నిపుణులు చెప్పుకొ చ్చారు. ఆ సమయంలో భూమిపై ప్రకంపనలు రావడంతోపాటు స్వల్ప కాలం వచ్చిన భూతరంగాలు గాల్లో కలిసి ధ్వని తరంగాలుగా మారతాయని వివరించారు. అధిక ఫ్రీక్వెన్సీ కంపనాల కారణంగా బూమ్ అనే శబ్దం వస్తుందని చెప్పారు. కొన్నిసార్లు కంపనాలు జరక్కపోయినా.. ఈ భారీ శబ్దాలు వచ్చే అవకాశం ఉందన్నారు. భూకంప కేంద్రం లోతు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువగా బూమ్ అనే శబ్దాలు వినిపిస్తాయని చెప్పారు. ఈరోజు ఢిల్లీ, బిహార్‌లో వచ్చిన ప్రకంపనల్లో భూకంప కేంద్రాలు 5 కిలో మీటర్ల నుంచి 10 కిలో మీటర్ల లోతులోనే ఉన్నాయని.. అందుకే పెద్ద ఎత్తున బూమ్ అనే శబ్దాలు వచ్చినట్లు వెల్లడించారు. ఇదంతా ఇలా ఉండగా.. మళ్లీ ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూకంపాలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలంతా చాలా జాగ్రత్తగా ఉండాలని నేరుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే వెల్లడించారు. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

# ఒకే ఇంట్లో శవాలై తేలిన కుటుంబ సభ్యులు..

కర్ణాటకలోని మైసూరులో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలవరపాటుకు గురి చేసింది. మైసూరులోని విశ్వేశ్వరయ్య నగర్‌లో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన వెలుగు లోకి వచ్చింది. ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఒక కుటుంబ ంలో ఏకంగా నలుగురు వ్యక్తులు విగత జీవులుగా కనిపించడంతో మృతులను మైసూరులో వ్యాపారం చేస్తున్న చేతన్(45), అతని భార్య రూపాలి (43), వారు కుమారుడు కుశాల్(15), చేతన్ తల్లి ప్రియంవద(65)గా పోలీసు అధికారులు గుర్తించారు. వ్యాపారి చేతన్ మొదట తన భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి వారు చనిపోయారు అని నిర్ధారించుకున్న తర్వాత తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వీరి ఆత్మహత్యకు అప్పుల బాధలే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులే వారిని ఆత్మహత్య కు ఉసిగొల్పినట్లు భావిస్తున్నారు. ఈ దారుణానికి ఒడిగట్టే ముందు చేతన్ అమెరి కాలో ఉంటున్న తన సోదరుడికి కాల్ చేసి, తన ఆర్థిక సమస్యల గురించి చెప్పుకున్నాడని, అప్పుల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటు న్నట్లు చెప్పి ఫోన్ కట్ చేసినట్లు పోలీసులు వివరాలు తెలిపారు.





# ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ

## రాజాసాబ్ టీజర్ విడుదల


రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాల నుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి.

వీఎఫ్‌ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు.

# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్



టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు.

# మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు

మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మల యాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.



# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉద్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి

# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ





ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,